

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# సంక్షేమ పాలన సీఎం కేసీఆర్‌కే సాధ్యం

- **బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాలకు మైండ్ బ్లాక్**
- **పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**
- **కాంగ్రెస్ నుంచి 50 మంది బీఆర్ఎస్‌లో చేరిక**

సంగెం, అక్టోబర్ 20: సంక్షేమ పాలన సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని నర్సానగర్ గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు శుక్రవారం రాత్రి పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సంక్షేమ పథకాల అమల్లో తెలంగాణ దేశంలోనే నంబర్‌వన్‌గా ఉందన్నారు. అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాలకు మైండ్ బ్లాక్ అయిందన్నారు. గ్యారంటీ లేని కాంగ్రెస్ మ్యానిఫెస్టోను నమ్మి మోసపోవద్దని ప్రజలను కోరారు. కాగా, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు జాటోత్ దేవా, సీనియర్ నాయకులు జాటోత్ భద్రయ్య, వార్డు సభ్యులు జాటోత్ రమేశ్, పాండు, నాయకులు జాటోత్ శంకర్, వెంకన్న, అజ్మీరా రవి, గుగులోత్ సమ్మయ్య, జాటోత్ జనార్దన్, తిరుపతి, అనుముల రాజు, రొట్టె మల్లేశం, ఉండీల భిక్షపతి, వేణు, జాటోత్ కిషన్, సతీశ్, ఆవునూరి సదయ్య, బుక్క శ్రీను, మల్లయ్య, స్వామి, ఓదెల ముత్యాలు, భాస్కర్, రాజమౌళి, కె.ప్రశాంత్, కె.రాజేందర్ తదితరులు బీఆర్ఎస్‌లో చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, నాయకులు ఉండీల రాజు, దొనికెల మల్లయ్య, సర్పంచ్‌లు జాటోత్ ఛత్రూనాయక్, బొల్లెబోయిన కిశోర్‌యాదవ్, నాయకులు రాకేశ్, రాజేందర్, రామ్మూర్తి, పెద్దపెల్లి వెంకటరాజ్యం, జాటోత్ బాసు పాల్గొన్నారు.

# నిరుపేదల అభివృద్ధే లక్ష్యం

- **దళితులందరికీ దళితబంధు పథకం అందిస్తాం**
- **'తూర్పు' ఎంతో అభివృద్ధి చెందింది**
- **ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**
- **కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో దళిత కుటుంబాల చేరిక**



కాంగ్రెస్ నాయకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

పోచమ్మమైదాన్, అక్టోబర్ 20: వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని నిరుపేదలను అన్ని విధాలా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. బీఆర్ఎస్ 22వ డివిజన్ ఇన్‌చార్జి మావురపు గీతా విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో మూడు దశాబ్దాల నుంచి పని చేస్తున్న వందలాది దళిత కుటుంబాలు శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరాయి. పోచమ్మమైదాన్‌లోని కెమిస్ట్రీ భవనంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నరేందర్ మాట్లాడుతూ 65 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. గత పాలకులు ఆజంజాహి మిల్లును అమ్ముకున్నారని, దేశాయిపేట తోళ్ల పరిశ్రమ అంతరించిపోతుంటే చోద్యం చూశారని విమర్శించారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఊహించని అభివృద్ధి చేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను మన రాష్ట్రంలో అమలు చేస్తున్నారని కొనియాడారు. పార్టీలో చేరిన దళితులందరికీ సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. దళితులందరికీ దళితబంధు, ఇళ్లు లేని వారికి దూపకుంటలో డబుల్ బెడ్‌రూం ఇండ్లు, స్థలాలు ఉన్న వారికి గృహలక్ష్మి పథకంలో ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. 58, 59 జీవో ద్వారా పేదలకు పట్టాలు పంపిణీ చేశామని వివరించారు. వరంగల్‌లో 24 అంతస్తులతో దేశంలో అతిపెద్ద ప్రభుత్వ దవాఖాన రూపుదిద్దుకుంటున్నదని తెలిపారు. కలెక్టరేట్ నిర్మాణ పనులు జరుగనున్నందున లేబర్‌కాలనీ సంపన్నుల కాలనీగా మారబోతున్నదని వెల్లడించారు. ఔటర్ రింగ్‌రోడ్డు పనులు జరుగుతున్నాయని, మెగా టెక్స్‌టైల్ పార్కులో నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. పోచమ్మమైదాన్ పక్కనే త్రీస్టార్ హరిత హోటల్ నిర్మాణం జరుగుతున్నదని వివరించారు.

### తాను పడిన కష్టాలపై పుస్తకం, వీడియో..

తాను పేదరికంలో పడిన ఇబ్బందులు, కష్టాలు, నష్టాలు, రాజకీయ జీవితంపై ఓ పుస్తకం, వీడియో తీయిస్తున్నట్లు నన్నపునేని తెలిపారు. 30 ఏళ్లపాటు కాంగ్రెస్‌లో పని చేసి, నేడు నరేందర్ గెలుపులో భాగస్వామ్యం అయ్యేందుకు డివిజన్‌కు చెందిన చుంచు రాజు, చుంచు మల్లేశం, చుంచు కృష్ణ, చుంచు నరేశ్, దామెర రవి, సాంబమూర్తి, గోపి, కొత్తపల్లి అరుణ్, గనిపాక పద్మతోపాటు 70 కుటుంబాల నుంచి 300 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, డివిజన్ ఇన్‌చార్జి మావురుపు విజయభాస్కర్‌రెడ్డిని నాయకులు గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు అనిల్, మాజీ కార్పొరేటర్ భిక్షపతి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు కంచర్ల శివ పాల్గొన్నారు.

### ఏకగ్రీవ తీర్మానం చేయడం అదృష్టం

ఖిలావరంగల్: అసెంబ్లీ ఎన్నికల్లో తనకు ఏకగ్రీవంగా మద్దతు తెలిపేందుకు ఆర్ఎంపీ, పీఎంపీలు ముందుకు రావడం నా అదృష్టమని ఎమ్మెల్యే నరేందర్ అన్నారు. శివనగర్‌లోని సాయి కన్వెన్షన్ హాలులో తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు తన కుటుంబ సభ్యులాంటివారన్నారు. నియోజకవర్గంలో ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు 300 గజాల స్థలం కేటాయించామన్నారు.

## మారిన సౌండ్ అండ్ లైట్స్ షో టైమింగ్స్

ఖిలావరంగల్, అక్టోబర్ 20: ఓరుగల్లు కోటలోని కీర్తి తోరణాల ప్రాంగణంలో టీఎస్‌టీడీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సౌండ్ అండ్ లైట్స్‌షో సమయం మారినట్లు ఇన్‌చార్జి అజయ్ తెలిపారు. ఫస్ట్ షో తెలుగు సాయంత్రం 6.30 నుంచి 7.20 గంటల వరకు, సెకండ్ షో ఇంగ్లిష్ లేదా హిందీలో రాత్రి 7.30 నుంచి 8.20 గంటల వరకు ఉంటుందని తెలిపారు. మారిన సమయం వచ్చే ఫిబ్రవరి వరకు కొనసాగుతుందని తెలియజేశారు. టికెట్లు పిల్లలు రూ. 20, పెద్దలు రూ. 40 చెల్లించాలని కోరారు.



## అన్ని వర్గాలను ఆకట్టుకునేలా
# బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

- **ప్రపంచ దేశాలను ఆకర్షిస్తున్న సంక్షేమ పథకాలు**
- **సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో బ్రహ్మాండమైన అభివృద్ధి**
- **మరోసారి ఆశీర్వదిస్తే డివిజన్ రూపురేఖలు మారుస్తా**
- **నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**
- **బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు**



చెన్నారావుపేట: బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేటరూరల్, అక్టోబర్ 20: సీఎం కేసీఆర్ ఇటీవల ప్రకటించిన బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నదని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఇటుకాలపల్లికి చెందిన 15 కుటుంబాలు పెద్ది సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరాయి. ఈ సందర్భంగా ముత్తోజు దినేశ్, దొనికెల కిరణ్, దామెర శివ, ఆగారపు రఘు, ఆకారపు కుమార్, దొనికెల శ్యామ్, దామెర ప్రభాకర్, సంగరబోయిన రామరాజుతోపాటు మరికొంతమందికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రపంచ దేశాలను ఆకర్షిస్తున్నాయన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో నర్సంపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. మరోసారి డివిజన్ ప్రజలు ఆశీర్వదిస్తే నర్సంపేటను మరింత అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, సర్పంచ్ మండల రవీందర్, ఎంపీటీసీ భూక్యా వీరన్న, ఉప సర్పంచ్ జమాండ్ల చంద్రమౌళి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, కార్యదర్శి దొరికెల కుమార్, క్లస్టర్ బాధ్యులు కడారి కుమారస్వామి, మచ్చిక నర్సయ్యగౌడ్, వార్డు సభ్యుడు బొడిగె వినయ్, నాయకులు లకిడె రాజేశ్వర్‌రావు, మెడబోయిన హరీశ్ పాల్గొన్నారు.

### అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే..

చెన్నారావుపేట: వచ్చే ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రానుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పుల్లాయబోడు తండాకు చెందిన 12 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరాయి. ఈ సందర్భంగా కార్యకర్తలను పెద్ది ఆశీర్వదించారు. తెలంగాణలో అన్ని వర్గాలను అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సమ్మునాయక్, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, పార్టీ గ్రామ అధ్యక్షుడు అజ్మీరా భిక్షపతి, మాజీ ఉప సర్పంచ్ బాలాజీ పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

ఖానాపురం, అక్టోబర్ 20: తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగని జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న అన్నారు. అశోక్‌నగర్‌లో శుక్రవారం ఆమె మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆడబిడ్డలతో కలిసి బతుకమ్మ పాటలు పాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బతుకమ్మ పండుగ విశ్వవ్యాప్తం అయిందన్నారు. ప్రతి మహిళ సద్దుల బతుకమ్మను సంతోషంగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కవిత, వైస్ ఎంపీపీ ఉమారాణి, మహిళలు పాల్గొన్నారు.



బతుకమ్మను ఎత్తుకున్న పెద్ది స్వప్న

**IN THE COURT OF THE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT HANAMKONDA**

O.S.No. 218 of 2023

Between :
A.P.Grameena Vikas Bank, DPO Branch, Hanamkonda, Reptd.by its Chief Manager ...Plaintiff
And
Jannu Vamshidhar ...Defendant
To
Jannu Vamshidhar, S/o Ilaiah, Age: 28 years, Occ: Business, R/o: H.No. 5-59/1, Ambedkar Colony, Perukawada, Rayaparthy, Warangal -506164. O/o: H.No.3-9-43, Reddy Colony, Hanumakonda - 506001.

Please take notice that the above plaintiff filed the suit for the recovery of money against you. The said sult is posted on 13-11-2023 for your appearance. Hence, please take summons that you have to appear in the above suit either in person or through an Advocate on 13-11-2023 at 10.30 a.m before the above mentioned Hon'ble court without fail. If you fall to appear on the said date and time, the matter will be decided exparte.

(By the order of the Hon'ble court)

Sd/- **GUNDA MUKTEESHWAR RAO, Moluguri Raju,** Advocates, H.No.8-3-72, old beet bazaar, Warangal - 506002. Mobile:9849391736

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా నా క్లయింటు M/s. Shriram Finance Ltd., Warangal-1 Branch వారు ఇచ్చిన బొగొట్టు ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్థి రిజిస్ట్రార్ తనఖా చేయించుకొని, శ్రీ/శ్రీమతి చెన్నూరి లలిత, తండ్రి: కీ.శే. కొమురయ్య గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకోన్నాము. కావున సదరు వ్యవహారముకు సంబంధించి, సదరు షెడ్యూలు స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్సు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నాటి నుండి (5) ఐదు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కాదు.

**SCHEDULE OF THE PROPERTY**

జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్ రిజిస్ట్రారు వర్ధన్నపేట గారి పరిధి, జిల్లా పరిషత్తు వరంగల్, మండలం మరియు మండల పరిషత్తు వర్ధన్నపేట, గ్రామం మరియు గ్రామ పంచాయితి నల్లబెల్లి రెవెన్యూ గ్రామంలోని గ్రామ పంచాయితి ఇంటి నెం. 5-07 నకు సంబంధించిన ఖాళీ స్థలం: 543.00 చ.గజాలు సరియగు 454.00 చ.మీటర్లు మరియు ఇందులో నిర్మింపబడిన ఆర్.సి.సి. గృహము కట్టుబడి విస్తీర్ణం: 870.00 చ.ఫీట్లు. సదరు గృహము హద్దులు: తూర్పు: 10 ఫీట్ల రోడ్డు, పడమర: ఉప్పరపల్లి-నల్లబెల్లి రోడ్డు, ఉత్తరం: మహ్మద్ అబుబాకర్ గారి ఖాళీ స్థలం, దక్షిణం: 10 ఫీట్ల రోడ్డు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా నా క్లయింటు M/s. Shriram Finance Ltd., Warangal-1 Branch వారు ఇచ్చిన బొగొట్టు ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్థి రిజిస్ట్రార్ తనఖా చేయించుకొని, శ్రీ/శ్రీమతి నేతుల @ మిరియాల కరుణ, తండ్రి: బక్కయ్య, (భర్త: మిరియాల రాజ్ కుమార్) గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకోన్నాము. కావున సదరు వ్యవహారముకు సంబంధించి, సదరు షెడ్యూలు స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్సు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నాటి నుండి (5) ఐదు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కాదు.

**SCHEDULE OF THE PROPERTY**

వరంగల్ జిల్లా రిజిస్ట్రారు, నర్సంపేట సబ్-రిజిస్ట్రార్ గారి పరిధిలోని, జిల్లా పరిషత్: వరంగల్లు, మండల పరిషత్తు: నర్సంపేట, రెవెన్యూ గ్రామం: మహేశ్వరం గ్రామ పంచాయితీ: మహేశ్వరం, మహేశ్వరం గ్రామంలో సర్వే నెం. 188 లో జి.పి. వార్డు నెం. 5 లో ఇ.నెం. 5-4/1 గల ఇంటికి తూర్పు దిశలో గల ఇంటి ప్లాటు ఖాళీ స్థల విస్తీర్ణం: 227 చ.గ.లు = 189.85 చ.మీ. సదరు ఆస్థి యొక్క హద్దులు: ఉత్తరము: 100 ఫీట్ల పి.డబ్ల్యూడి ఆర్ అండ్ బి రోడ్డు (నర్సంపేట టు వరంగల్), దక్షిణము: కెనాల్ కాలువ, తూర్పు:మిరియాల సమ్మయ్య గారి భూమి, పడమర: బొల్ల భాగ్యలక్ష్మి గారి ప్లాటు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

**IN THE COURT OF HON'BLE FAMILY COURT JUDGE AT HANAMKONDA**

**F.C. O.P. No. 351 of 2022**

Between:
Nikhat Parveen ...Petitioner
And
Md. Yakub Shareef ...Respondent
**To**
Md. Yakub Shareef, S/o. Yousuf Shareef, Age: 35 years, Occu: Pvt. Employee, R/o. H.No. 2-1-811/1, Lashkar Singaram, Vidyaranyapuri, Hanamkonda District.

Please take notice that the above F.C.O.P., filed by the petitioner against you for restitution of conjugal rights and the said case is posted on 17-11-2023 for your appearance. Therefore, you are hereby requested appear before the said court on the date 17-11-2023 at 10:30 a.m. either in person or through an Advocate, failing which the matter will be decided exparte.

"By order of the Court"
Date:17-10-2023,

Sd/- **CH. RAMA KRISHNA, B.SAMPATH,** Advocates,
R/o. H.No. 1-7-819/3, Shanthinagar, Road No. 14, Hunter Road, Hanumakonda Dist., Cell: 9849250040.